నమ్మకమైన పాత దంపుడుబియ్యం మరబియ్యంనకు
శ్రీవిజయరైస్ కంపెనీ
గవర్నరుపేట విజయవాడ 2 ఫోన్ నెం 704

Regd No. M 1118

వంపుటం 48 సంచిక 273

ఆంధ్రపత్రిక

FOUNDER DESODHARAKA K NAGESWARA RAO

శనివారం 6-1-1962 ★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

కంచి
ధర్మవరం
బెంగుళూరు
బెనారస్
పట్టుచీరలకు
లక్ష్మీ జనరల్ స్టోర్స్ గవర్నరుపేట విజయవాడ

'మత, భాషాకక్షలు రెచ్చగొట్టే శక్తులను పూర్తిగా నిర్మూలించాలి'

కృష్ణపురికాంగ్రెస్‌మహాసభఅధ్యక్షోపన్యాసంలోకాంగ్రెసువాదులకు శ్రీసంజీవరెడ్డి హెచ్చరిక

జాతిశ్రేయస్సుకు హానికలిగించే భాషా రాష్ట్రాలను తుడిచివేయాలని సలహా

ప్రణాళికలద్వారా సాధించిన అభివృద్ధి సమీక్ష: పట్టణాదాయాలకుపరిమితి పెట్టాలని సూచన

శ్రీకృష్ణపురం, జనవరి 5

ఇటీవలి భాషామత వివాదాలకు కారణభూతమైన జాతీయ, సంఘ వ్యతిరేకశక్తులను సమూలంగా నాశనంచేయాలని అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ నీలం సంజీవ రెడ్డి పాట్నా అధ్యక్షోపన్యాసంలో ఉద్బోధించారు.

వల్లభాయినంవత్సరాలక్రితం కాంగ్రెస్ భాషారాష్ట్రాలను సమర్థించినమాట నిజమేననీ, కాని భాషారాష్ట్రాలు జాతీయ ప్రయోజనాలు సాధించేబదులు, జాతి వ్యతిరేక శక్తులను ప్రోత్సహిస్తే భాషారాష్ట్రాలు సమర్థనీయాలు కావనీ వాటిని అణచివేయాలని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

జాతీయసమైక్యతావశ్యకతకు అత్యంత ప్రాధాన్యత నిచ్చిన ప్రధాని నెహ్రూను అభినందించి ఈ సమైక్యతను సాధించే ప్రధాన మార్గం విద్య అని శ్రీ రెడ్డి అభిప్రాయపడ్డారు

వర్గీకరణ కాన్వీయ దృక్పథంతో కూడిన విద్వేషంతోనూ, మత మౌఢ్యంతోనూ, వాస్తవికంగానూ బోధించాలని శ్రీ సంజీవరెడ్డి అభిప్రాయపడ్డారు

ప్రతీ నైజాం గల కుల మత భాషా తత్వాలను గురించి శ్రీ సంజీవరెడ్డి కాంగ్రెసు కార్యకర్తలను హెచ్చరించారు

ప్రసంగ పాఠం

కాంగ్రెస్ అధ్యక్షుడుగా మూడవ పర్యాయం మిమ్మల్ని ఉద్దేశించి ప్రసంగించే పదవి కాలం నాకు లభించింది ఈ పవిత్ర పదవికు బాయకత్వం వహించే గౌరవం నాకు లభించిన ఈ రెండు సంవత్సరాలు భారతీయ కాక ప్రపంచానికి కూడా అత్యంత ప్రధానమైనవి అంతర్జాతీయ రంగంలో దృశ్యాలు అతి శీఘ్రంగా మారిపోతూ ఉన్నాయి ప్రపంచంలో సమసమాజపు చివరి చిహ్నాలు గడగడ లాడిపోవటం ఇటీవలే చూశాం ఈ రెండు సంవత్సరాలూ నా కెంతో ఉద్రిక్తతను కలిగించాయి అంతేకాదు విద్యావిషయకంగానూ, అనుభవార్హమైన దృష్టాన్తం కూడా నాకు ఈ రెండు వర్షాలు నా ప్రధానమైనవి అందువల్ల పదవీ విరమణ చేయనున్న అధ్యక్షుడుగా భారమైన హృదయంతో ఈ చివరి అధ్యక్షోపన్యాసం చేస్తున్నాను నా పదవీ భారాన్ని నిర్వహించటంలో పూర్తిగా సహకార ప్రోత్సాహం నిచ్చి బలపరచిన కాంగ్రెస్ సహచరులకు నా హృదయపూర్వక కృతజ్ఞత తెలుపకపోతే నేను నా విధిని నిర్వహించినవాణ్ణి కాలేను

గత సంవత్సరం మనం కలుసుకున్న తరువాత రెండవ ప్రణాళికను విజయవంతంగా పూర్తిచేశాం తృతీయ ప్రణాళికను భారీగా ప్రారంభించాం పాంచ కార్మికాభివృద్ధికి మొదటి రెండు ప్రణాళికలూ గట్టి పునాదులు వేశాయి ఉక్కు విద్యుత్తు యంత్ర నిర్మాణ కర్మాగారాలు మున్నగు భారీ పరిశ్రమలు కొన్ని పూర్తి అయ్యాయి కొన్ని అవుతున్నాయి వీటి ప్రారంభికపై తృతీయ ప్రణాళికలో ఇనుమిక్కిలి వేగంతో పారిశ్రామిక ప్రగతి సాధ్యమవుతుంది 1956 లో మన పారిశ్రామికీకరణ విధానాన్ని స్పష్టంగా నిర్వచిస్తూ తీర్మానించాం భారత్ వంటి బడుగుదేశం స్వయం ఉత్పాదితమైన స్వయం పోషకమైన ఆర్థిక వ్యవస్థను సాధించాలంటే ప్రభుత్వరంగం, వ్యాపార రంగాల వంటి కృత్రిమ విభజన వదికిరాదు దేశీయ సంపదను పెంపొందించటానికి జరుగుతున్న జాతీయ కార్యక్రమంలో ప్రభుత్వ వ్యాపార సహకార రంగాలు భాగాలు ఇవి కలసి పనిచేయాలి అలా కాకుంటే దేశంలోని కొన్ని భాగాలు మాత్రమే కాక కొన్ని విషయాలు మాత్రమే అభివృద్ధి అవుతాయి దేశం మొత్తం అభివృద్ధి చెందటం దృష్టిలో ఉంచుకొని ఏవి విషయాలకు ముందు ప్రాధాన్యత యివ్వాలని నిర్ణయించేదే ప్రణాళిక అన్ని రంగాలు విజయవంతంగా కృషి చేస్తేనే దేశ పారిశ్రామిక సంపద వృద్ధి చెందుతుంది

భారత్‌లో దేశ సంపదను వృద్ధి చేయటం మాత్రమే సమస్య కాదు అభివృద్ధి చెందిన యీ సంపద సమస్త జనులకూ లభించే విధంగా పాంథిక, ఆర్థిక వ్యవస్థను రూపొందించటం ప్రధాన సమస్య ఆర్థిక అసమతారుణంగా ఉంది నైతికంగా ఇది చాలా చెడ విషయం జాతీయ సంఘటిత ప్రయత్నాల ద్వారా సంపదే పెంపొందించుకుంటున్న ఆధునిక సమాజంలో ఈ అసమత పనికి రాదు దేశం, సమస్త ప్రజలు సర్వతోముఖంగా అభివృద్ధి చెందాలంటే ఈ అసమతను తొలగించి సమానావకాశాలు లభింపచేయాలి

రెండు ప్రణాళికలో సాధించినది

రెండు సంవత్సర ప్రణాళికను జయప్రదంగా అమలు జరిపిన తరువాత ఏమి సాధించాం. ఏమి సాధిద్దా మనుకుంటున్నాం అనే విషయాన్ని సింహావలోకనం చేయటానికి ఇది తగిన సమయం గత పది సంవత్సరాలలోనూ మన ఆర్థిక పరిస్థితి త్వరితగతిన అభివృద్ధి చెందిందనటంలో సందేహంలేదు మన ఆర్థిక సాంఘిక వ్యవస్థ భవిష్యత్తులో ఎలా ఉండాలో స్పష్టంగా లక్ష్యించాం తత్ఫలితంగా, దేశపు దీర్ఘకాలిక ప్రయోజనాలకూ తగు వర్యలు తీసుకున్నాం

సాంఘికార్థికాభివృద్ధి లక్ష్యించే అనేక ప్రాజెక్టులు దేశమంతటా క్రమబద్ధంగా స్థాపించాం భూమికి సంబంధించిన సంస్కరణలు చేశాం దేశవ్యాప్తంగా వ్యవసాయం అభివృద్ధి చేశాం మహాకాయపరిశ్రమలు స్థాపించాం ప్రభుత్వరంగానికి ప్రాధాన్యత ఇస్తూ భారీ పరిశ్రమలు స్థాపించాం సోషలిస్టు పద్ధతి సమాజాన్ని లక్ష్యంగా స్వీకరించాం ఆర్థిక శక్తి ఇతోధికంగా సంపకమయ్యేందుకు ప్రగతిశీలమైన ప్రయత్నాలు చేశాం ప్రణాళికాబద్ధమైన ప్రయత్నాల ద్వారా మనం గత పది సంవత్సరాలలోనూ సాధించిన విజయాలు ఇవి :

పారిశ్రామిక వ్యవసాయాభివృద్ధికి అత్యంత అవశ్యకమైన రవాణా సౌకర్యాలు బాగా పెరిగాయి వ్యవసాయోత్పత్తులు 41 శాతం ఆహారధాన్యాలు 46 శాతం అభివృద్ధి చెందాయి పారిశ్రామికోత్పత్తులు దాదాపు రెట్టింపు అయ్యాయి పారిశ్రామిక రంగంలో 15 శాతంగా ఉన్న ప్రభుత్వరంగం నేడు 84 శాతానికి పెరిగింది ఈ పెరుగుదల ఉక్కు బొగ్గు గనులు మున్నగు కీలక పరిశ్రమలలోనే జరిగింది

గ్రామ పరిశ్రమలు, లఘు పరిశ్రమల రంగంలో కూడా తగు అభివృద్ధి జరిగింది విద్య సాంకేతిక శిక్షణావకాశాలు కూడా ఇతోధికమైనాయి., పాఠశాలలు వైద్యశాలలు చాలా ఎక్కువైనాయి ప్రజల ఆరోగ్యం బాగా అభివృద్ధి చెందింది ఇందువల్ల 1940 నాయల్లో 32గా ఉన్న సగటు జీవిత కాలం ఇప్పుడు 47 5 సంవత్సరాలకు పెరిగింది మన ప్రజల జీవన పరిస్థితులు బాగా వృద్ధిచెందా యనటానికి ఇది నిదర్శనం గత పది సంవత్సరాలలోనూ జాతీయాదాయం 42 శాతం అభివృద్ధి చెందింది తలవారీ ఆదాయం 16 శాతం వృద్ధి అయింది అంతేకాక సాంఘిక సేవా శాఖలను మనం అరక్ష్యం చేయలేదు విద్య, ఆరోగ్యం, వెనుకబడిన జాతుల శ్రేయస్సు మున్నగు వాటికి ఇతోధిక అవకాశాలు ఒసగూర్చాం

విద్యారంగంలో

ఈ సందర్భంగా విద్యారంగంలో మనం సాధించిన ప్రగతిని ప్రత్యేకంగా ప్రస్తావించవలసి ఉంది ప్రజల విద్యా ప్రమాణాల పెంపుదల మీదనే ఉన్నతి జీవన ప్రమాణాలు, ఉదార భావాలు ఆధారపడి ఉంటాయి

(రేపు పేజీ చూడుడు)



పాట్నాలో రైల్వేస్టేషను కాంగ్రెసుఅధ్యక్షులు శ్రీ సంజీవరెడ్డికి స్వాగతం చెబుతున్న శ్రీ జగజీవనరాం ప్రభృతులు

సామ్యవాదం ఒక్కటే ప్రపంచానికి శరణ్యం

సభలో ప్రధాని హెచ్చరిక

స్వతంత్రపార్టీ, మతప్రధాన పక్షాల అభివృద్ధి నిరోధచర్యలపై తీవ్ర విమర్శ

శ్రీకృష్ణపురి, జనవరి 6

ఆధునిక ప్రపంచానికి సామ్యవాదం ఒక్కటే శరణ్యమని భారతప్రధాని నెహ్రూ నేడిక్కడ కాంగ్రెస్ విషయ నిర్ణయ సంఘసమావేశంలో గద్గదస్వరంతో పలికారు

ఎటువంటి సామ్యవాద స్వరూపం ఆదర్శప్రాయమైనదన్న విషయం ఆయా దేశాలపై ఆధారపడి వుంటుందన్నారు.

జాతీయవిధుల నిర్వహణలో మత ప్రధాన సంస్థలతోకాని, ప్రతీపశక్తులతోకాని, స్వతంత్ర పార్టీతోకాని రాజీ 'పనేమిరా' సంధివంకాదని మహోద్రిక్త కంఠంతో జాతిచ్చారు

జాతీయ సమస్యల పరిష్కారంలో ఇతర పక్షాలతో సమాధాన పడాలని కాంగ్రెసు సభ్యుడు శ్రీ కమల్ సయన్ బజాజ్ సూచించడాన్ని అది మహా విపరీతమైనసూచన అని భూమిదద్దరిల్లే రీతిలో నెహ్రూ జవాబిచ్చారు.

ఆధునిక ప్రపంచంలో సామ్యవాదం ఒక్కటే గత్యంతరమంటూ బూజు పట్టిన విధానాలకు ఈ బంగారు యుగంలో స్థానం లేదు, లేదు అని నొక్కి పలికారు

స్వతంత్ర పార్టీతో లేదా మత ప్రధాన పక్షాలతో సమాధాన పడాలని యోచిస్తున్న కాంగ్రెసువారు లందరూ తక్షణమే మూటా ముల్లే సర్దుకొని కాంగ్రెసు కోటనుంచి కైటబడి ఇంకే పార్టీలోనైనా చేరవచ్చునని శ్రీ నెహ్రూ "నోటీసు" ఇచ్చారు

పూర్వపు జాగీర్దారీ, జమీందారీ ప్యూడల్ వ్యవస్థ పునఃస్థాపితం కావాలని ఎవరైనా సూచిస్తే అది దుష్పాధ్యమని, ఆ పప్పులు ఉడకవని ముఖాన్నే చెప్పివేయ దలచానన్నారు

ఈ కారణంగానే సామ్యవాద పంథాను భారత్ ఎంచుకొన్నదంటూ శ్రీ నెహ్రూ ఇంకా యిలా పేర్కొన్నారు

"నిబంధనాబద్ధమైన సామ్యవాదాన్ని దేనినీ మనం కలించివుండలేదు సామ్యవాద లక్ష్యాన్ని మాత్రమే మనం చేబట్టవున్నాము, ప్రజల మేధావితనం బట్టి, ఉపజ్ఞ మనపరించి అది స్వేచ్ఛగా పరిణామ పరిణామిందే మనం ఎంచుకొన్న సామ్యవాదం మార్పులకు వీలైనది, కనుక కర్కశ సూత్రావళికాదు

"స్వతంత్రపార్టీ నాయకులు పెక్కు కోటాబ్దాల క్రితపు నీతిధిలో తారట్లాడుతున్నారు పెటు బడిదారీ వ్యవస్థకు పెట్టని కోటఅయిన అమెరికాలోనే వారివాదనలు కార్యరూపంలో కన్పించలేదు ఇప్పుడు మొత్తంతా సామ్యవాదంవైపే భారత్ లోకంటే అమెరికాలోనే వ్యక్తి స్వామికరంగంపై ప్రభుత్వపు కఠిన నిర్బంధాలు అధికంగా వున్నవని స్వతంత్రపార్టీ నాయకులు గ్రహించదగును ప్రభుత్వ పారిశ్రామిక రంగం భారత్ లోకంటే అమెరికాలోనే విస్తృతమనికూడా వారు తెలుసుకొన దగును

"భారతదేశంలో ప్రజాభ్యుదయ పథంలో అడ్డు పడ్డ చెప్పక్తి కనుపుచు చీపిరితో ఊడ్చి పారవేయాలని రాండి శేబులు మహాధిపతి గాంధీమహాత్ముడు ప్రకటించివున్నారు ఏదో ఒక పరానికి నష్టదాయకమయ్యే ఏ పనినీ చేయకూడదని చేతులముడుచుకు కూర్చుంటే ఈ అభ్యుదయ ప్రపంచంలో భారతి ఎక్కడ వెనక గొంగలి అక్కడే" పామెతి అవుతుంది ఈ యాంత్రిక యుగంలో మనసుల మరమ్మత్తుకు ముందు ఉపక్రమించాలి!

"మతి ప్రధాన పక్షాలతోగాని, కాంగ్రెసు వ్యతిరేకించే పక్షాలతో కాని రాజీపడడము కేదిక్కల్ల

నెహ్రూ నవాలు

48 కోట్ల భారత ప్రజానీకాన్ని భారతి చరిత్రలోఅపూర్వమైన యాత్ర వీలున్నది అమెరికా మాజీ విదేశాంగ మంత్రి జాన్ ఫాస్టర్ డల్లెస్ గోవా పోర్చుగీస్ రాష్ట్రమని అంగీకరించేంతవరకూ వెళ్లారు దీన్ని బట్టి గోవా సమస్య ఎంతో జటిలంగా తయారైందో భారతి భద్రతకు అది ఎంత ప్రమాదం తెచ్చి పెట్టగలదో స్పష్టమౌతూ ఉంది

"గోవాలో విజయాన్ని సైనిక విజయమని అనరాదు ఎందుకంటే అక్కడ పోరాటమేమీ జరగలేదు, పోర్చుగీసువాళ్ళు ప్రతిఘటించనూలేదు అయితే మన సైన్యం విమాన బలం, నౌకాదళం, కలసికట్టుగా వ్యవహరించి అతి త్వరగా సాధ్యంగా సమర్థంగా గోవాలో పోర్చుగీస్ సామ్రాజ్యాధిపత్యాన్ని తుదముట్టించాయి అదే గొప్ప పని దర్యలో ఒక్క పొరపాటు కూడా చాలదు సైన్యంలో ఉద్విగ్నతా వస్తువాలా స్వల్పం ఈ దర్యమొత్తిందో, మన సేనాదళ వ్యూహరచన సామర్థ్యానికి, పన్నాహాలలో వారి మెళకువకు తార్కాణం"

వాళ్లాయిన శేలందర్లమ్మ కాస్టే ఆఫీసులో పన్నెస్తున్నారట అవి ఆ మిడిసిపాటు.

సమ్యానికి—ఉజ్జ్వల భవిష్యత్ నిర్మాణమనే సమ్యానికి—చేర్చడమనే పల్లత్యంతో కాంగ్రెసు పుట్టిన్నన్నది"

స్వతంత్రపార్టీ నాయకులు 15 శతాబ్దపు వాతావరణంలో బ్రతుకుతున్నారంటూ అభ్యుదయకాలపు యాంత్రపు ముళ్ళను వెనక్కు త్రిప్పడానికి గాని, రాజులు, జాగిర్దార్లు మహారాణీలు నిలయ వృత్యం చెయ్యడానికిగాని, బూజుపట్టిన పద్ధతులు మన గొంతుకలు నులుముడానికి గాని వీలు యిచ్చేదికేదని శ్రీ నెహ్రూ పక్కాణించారు. స్వతంత్రపార్టీ ఎలాంటి జీవితి ప్రశ్నించారు ప్రతిపక్షాలను కాంగ్రెసు ధైర్యంతో ఎదుర్కొనాలని ఉద్బోధించారు. బీహార్ స్వతంత్రపార్టీ నాయకులకు రాజాల జీవులపై కలవ్యామోహంపట్ల ఆశ్చర్యం ప్రకటించారు.

ప్రపంచగతిని, భారత్‌గతిని చూడండి తెలుసుకొని, ప్రపంచ అనేక జాతుల ప్రభావాన్ని గ్రహించి, ఏవి సర్వధార్యమో, ఏవి విసర్జనార్హమైనవో ఎరిగి నడుచుకుని ప్రధాని సలహా యిచ్చారు.

'మద్రాసు'పై దెబ్బ

ఒకప్పుడు మహావ్యాధిగా పరిగణించబడిన సామ్యవాదం ఇప్పుడు గౌరవప్రదమైనదని, అమెరికాలోనే కొన్ని సంస్థలలో దానికి గౌరవస్థానం ఏర్పడిందని అయితే ఈ మహార్త ఇంతవరకు (మద్రాసుకు శ్రీ రాజగోపాలాచారికి) మాత్రం అందలేదని జవహర్ నాయకుడు ఎత్తిపొడిచారు

రాజస్థాన్ రాజాలపట్ల రాజాల "కనికరం"మాపి వారి ధనం పడిపోయినందుకు విచారించారంటూ పూర్వం రాజులకు అదాయంవుండేవారికి కాంగ్రెసు పాపంకదా అని 40 లక్షల ధనం ఇచ్చినప్పుడని, ఇంతకెవ్వరు మిత్రం యిచ్చడం ఎంతో బాధాకరమైనా మాట నిలుపుకునేందుకు కాంగ్రెస్ ఈపని చేసిందనీ ఇకముందుకూడా మాట నిలుపుకొంటుందని శ్రీ నెహ్రూ తిరిగి మాటఇచ్చారు రాజులకు ఇంతకి పెద్దటి మాటలాడ్డం చేతటం ప్రపంచ చరిత్రలోనే అపూర్వమా అద్వితీయమా అని పేర్కొన్నారు

గోవాపై చర్యవల్ల భారతవిధానం లవలేశమైనా మారలేదు

పాశ్చాత్యుల విమర్శలకు నెహ్రూ జవాబు

ఇన్నేళ్లుగా సమితి కెంతో సేవచేసిన భారత్ పై అర్థంలేని విమర్శలకు ప్రధాన మంత్రి ఆవేదన

శ్రీకృష్ణపురి, జనవరి 5

గోవాపై చర్య తీసుకున్నతరువాత, భారత శాంతిపంథా గాని, ఏ కూటమితోనూ సంబంధం పెట్టుకోకుండా ఉండాలన్న భారత తటస్థవిధానంగాని ఏమాత్రం మారలేదని, ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ ఇవాళ కాంగ్రెస్ విషయనిర్ణయసభలో స్పష్టంచేశారు

గోవాపై చర్యకు బ్రిటిష్, అమెరికన్ పత్రికలు క్రోధం కక్కుతూ విమర్శలు చేసినందుకు నెహ్రూ ఆశ్చర్యం ప్రకటించారు "గోవాలో మనం చర్యతీసుకోడానికి మనకు సంపూర్ణమైన హక్కున్నది ఈ విషయంలో నా కేమాత్రం సందేహంలేదు అన్నారు

గోవాపై చర్యతీసుకుని, భారత దేశం ఐక్యరాజ్యసమితి విచ్ఛిన్నమైపోయే ప్రమాదం తెచ్చిపెట్టిందని పాశ్చాత్య రాజ్యాలలో కొన్నివర్గాల వారు విమర్శించడం ఆశ్చర్యంగా ఉంది ఇన్ని సంవత్సరాలుగా మనం ఐక్యరాజ్యసమితికి చేసిన సేవఅంతా మరచిపోయి మనల్ని పూర్తి మాటలనడం బాధాకరంగా ఉంది నేను సమితి ధర్మసిద్ధాంతాలలో దేనినీ భగ్నం చేయలేదు" అని ప్రధాన మంత్రి అన్నారు

"ఈ విశాల ప్రపంచంలో జ్ఞానంగల అన్నిమార్గాలను బండి చేశారు ప్రముఖులకు కోటాయించిన ద్వారంనుండి లోపలికి రాప్రయత్నించారు కాని లాభం లేకపోయింది కొంతమంది ప్రతికా విలేఖరులను కొట్టారు కూడా

ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ పెందాల్ లోకి రాగానే ఒక పత్రికాప్రతినిధి తిను ఇబ్బంగులను ఆయనకు చెప్పారు అంతా త్రోసుకుని త్రొక్కుకుంటున్నారు నీవుకూడా అదే ఎందుకు చేయరాదు అన్నారు

విదేశీపత్రిక ప్రతినిధులుపోగా, చాలా మంది పత్రికలవాళ్లు బయటఉండగానే మహాసభ కార్యక్రమం ప్రారంభమైంది పెందాల్ లోపల ఉన్న జనం కొంత ప్రశాంతంగాఉన్న సమయంలో జగ్జీవనరాం స్వాగతోపన్యాసం చదివారు కాంగ్రెస్ అధ్యక్షునికి పూలమాలలేశారు ఉపన్యాసం చదవడానికి మైక్ దగ్గరకు వచ్చేసమయంలో జనంలో కలకలం బయలుదేరింది గుంపులుముందుకు త్రోసికొని రాసాగారు సంజీవరెడ్డి ఉపన్యాసం ప్రారంభించలేకపోయారు జగ్జీవన్‌రాం, నెహ్రూలు ఎంతో విజ్ఞప్తి చేశారు జనం అగలేదు

ఎంతిగానో విజ్ఞప్తులు చేసినా లాభం లేకపోయింది

జనం త్రొక్కిడిలో, గందరగోళంలో కొందరు మూర్ఛపడిపోయారు. వేదికపైకి త్రోసుకవచ్చిన గుంపులు పై కోళాలద్వారా 'రఘుపతిరాఘవ రాజారాం' అంటూ పాటలు మొదలు పెట్టారు వృద్ధులకు, స్త్రీలకు, పిల్లలకు త్రొక్కిలాటమంచి తప్పించి బయటకు పంపడానికి కొందరు వలంటీర్లు ప్రయత్నించారు

సభపథ ఇంకో గంటకు ఆరంభిమవుతుందనగా గుంపులు పందిరిలోకి గలగలా

జనం త్రొక్కిడిలో, గందరగోళంలో కొందరు మూర్ఛపడిపోయారు. వేదికపైకి త్రోసుకవచ్చిన గుంపులు పై కోళాలద్వారా 'రఘుపతిరాఘవ రాజారాం' అంటూ పాటలు మొదలు పెట్టారు వృద్ధులకు, స్త్రీలకు, పిల్లలకు త్రొక్కిలాటమంచి తప్పించి బయటకు పంపడానికి కొందరు వలంటీర్లు ప్రయత్నించారు

సభపథ ఇంకో గంటకు ఆరంభిమవుతుందనగా గుంపులు పందిరిలోకి గలగలా

స్వతంత్ర పార్టీ

కిరీటాల, తలపాగాల, టోపీల కుప్ప!

శ్రీకృష్ణపురి, జనవరి 4 —

స్వతంత్రపార్టీ కిరీటాల, తలపాగాల, రకరకాల టోపీల ధారుల తమాషాసంపుగా భారతి ప్రధాని శ్రీ నెహ్రూ నేడు అభివర్ణించారు

కాంగ్రెసు విషయనిర్ణాయక సంఘ సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ ఆగ్రహోన్మత్తతతో కాంగ్రెసును దుయ్యబట్టడం తప్ప ఈ పార్టీ నాయకులకు వేరే కార్యక్రమంకాని, విధానం కాని లేదంటూ ఆ పార్టీ ఎప్పటి మంచి పుట్టుకవచ్చిందో తెలియకుండా వున్నదని శ్రీ నెహ్రూ పేర్కొన్నారు

75 సంవత్సరాల సేవాత్యాగాలను నిరర్థకం చెయ్యడమే స్వతంత్రపార్టీ ఉద్దేశ్యమని వ్యాఖ్యానించారు కూడా

కాంగ్రెస్ మహాసభ అకస్మాత్తుగా వాయిదా

వేదికపై గుంపులదాడి: నాయకుల నిష్క్రమణ

శ్రీకృష్ణపురి, జనవరి 5

లక్షలాది ప్రజాసమూహాలు మహాసభ వేదికపై దాడిచేయడం వల్ల, జాతీయ కాంగ్రెస్ 67 వ మహాసభ అకస్మాత్తుగా వాయిదాపడింది

పరిస్థితి అదుపుతప్పి తన ఉపన్యాసం సాగించడం అసంభవమని గ్రహించినందున నేటికి సమావేశం ముగిసిందని ప్రధాని ప్రకటించారు

కాంగ్రెసు మహాసభలో ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ జగజీవనరాం స్వాగతోపన్యాసం ముగించగానే, మహాసభలో పెద్దగందరగోళం జరిగింది

మహాసభకు హాజరైన 5 లక్షలమంది జనం ఉన్నత్తులేచి వేదికపైకి త్రోసుకొని వచ్చారు

గుంపులను అదుపులో పెట్టడం సాధ్యంకావందున అనేకమంది నాయకులు వేదిక వదిలి పెట్టి వెళ్లారు గుంపులు, వేదికపైకి దాడిచేశాక మైక్రోఫోనులద్వారా నాయకులు, బీహార్‌కు అప్రతిష్ట లేదన్ను అంటూ

అధ్యక్షుడు సంజీవరెడ్డి ఉపన్యాసం ప్రారంభించలేకపోయారు జగ్జీవన్‌రాం, నెహ్రూలు ఎంతో విజ్ఞప్తి చేశారు జనం అగలేదు

అన్నిమార్గాలను బండి చేశారు ప్రముఖులకు కేటాయించిన ద్వారంనుండి లోపలికి రాప్రయత్నించారు కాని లాభం లేపపోయింది కొంతమంది పత్రికా విలేఖరులను కొట్టారు కూడా

ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ పెందాల్ లోకి రాగానే ఒక పత్రికాప్రతినిధి తిను ఇబ్బంగులను ఆయనకు చెప్పారు అంతా త్రోసుకుని త్రొక్కుకుంటున్నారు నీవుకూడా అదే ఎందుకు చేయరాదు అన్నారు

విదేశీపత్రిక ప్రతినిధులుపోగా, చాలా మంది పత్రికలవాళ్లు బయటఉండగానే మహాసభ కార్యక్రమం ప్రారంభమైంది పెందాల్ లోపల ఉన్న జనం కొంత ప్రశాంతంగాఉన్న సమయంలో జగ్జీవనరాం స్వాగతోపన్యాసం చదివారు కాంగ్రెస్ అధ్యక్షునికి పూలమాలలేశారు ఉపన్యాసం చదవడానికి మైక్ దగ్గరకు వచ్చేసమయంలో జనంలో కలకలం బయలుదేరింది గుంపులుముందుకు త్రోసికొని రాసాగారు సంజీవరెడ్డి ఉపన్యాసం ప్రారంభించలేకపోయారు జగ్జీవన్‌రాం, నెహ్రూలు ఎంతో విజ్ఞప్తి చేశారు జనం అగలేదు

క్రీడారంగం

మద్రాస్ టెస్టుకు 16 మంది భారతీయుల ఎన్నిక

కలకత్తా విజేతలకు నెహ్రూ ప్రశంస: మన విజయ సమీక్ష

కలకత్తా, జనవరి 4

మద్రాసులో జనవరి 10 వ తేదీనుంచి ఇంగ్లండుతో ప్రారంభం కానున్న విదవ, చివరి, టెస్టు క్రికెట్ పోటీలో భారతజట్టుకు తాత్కాలికంగా 16 మంది ఎన్నికైనారు. హైదరాబాద్ ఆటగాడు శ్రీ ఎమ్. ఎమ్. జయసింహా వీరిలో ఒకరు.

కలకత్తా టెస్టును గెలుచుకొన్న భారతజట్టును శ్రీ నెహ్రూ అభినందించినట్లు పాట్నా వార్త.

వాల్గవ టెస్టులో భారత్ రెండ ఇన్నింగ్స్‌లో వాయకుడు శ్రీ కంట్రాక్టర్‌కు తుడి అరచేయి దెబ్బతిన్నందువల్ల అయన స్థానే అతి నేర్పుగా నాయకత్వ వహించిన ఉమ్రీగర్ భారత్ విజయానికి మిక్కిలి హర్షం ప్రకటించారు

మద్రాస్ టెస్టువేళకు శ్రీ కంట్రాక్టర్ కోలుకోగలడనుకొంటున్నారు

భారత విజయానికి హర్షసూచనగా పశ్చిమబెంగాల్‌లో ప్రభుత్వం అరరోజు సెలవు ప్రకటించింది

శ్రీ ఉమ్రీగర్ ఇంగ్లండు రెండవ ఇన్నింగ్స్‌లో భారత్ ఫీల్డింగ్ ను పక్కదువ్వి చేసి, తరచు బ్రహ్మాండమైన్ తిరుగుళ్ళు భారత్ విజయం

లిబర్టీ టాకీస్ ఫోన్ 88592 (మద్రాసు)
నేటి నుండి - శ్రీ విజయ్స్
శాంతినివాసం (తెలుగు)
ఎ వాగేశ్వరరావు, దేవిక, రేలంగి, రాజసులో బస వటిలిపోతి

ప్రకటన

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ గ్రంథాలయముల చట్టం 1960 సెక్షన్ 10 (2)(బి) ననుసరించి, పబ్లిక్ గ్రంథాలయముల పాలక సంఘ సభ్యులు (Members of the Governing Bodies) జిల్లాలో నున్న ప్రతి రెవెన్యూ డివిజనుకు, వారి లో నుండి యిద్దరు సభ్యులను, శ్రీకాకుళం లోకల్ లైబ్రరీ అథారిటీకి ఎన్నుకొనవలసియున్నది గావ ప్రభుత్వముచే నుంచబడిన గ్రంథాలయములు పడుపుచున్నవారు, వారివారి పాలక సంఘ సభ్యుల (Members of the Governing Bodies) పూర్తి పేర్లు, చిరునామాలను, కలెక్టరీ, లోకల్ లైబ్రరీ అథారిటీ, శ్రీకాకుళం చిరునామాకు రిజిస్టరు పోస్టుద్వారా భోగట్టా 18-1-62 (1962 జనవరి పదు నెనిమిదవ తేదీ) లోగా పంపించవలసినదిగా యిందు మూలముగా కోరడమైనది.

కా. బావయ్య 27-12-61
జిల్లా విద్యాశాఖాధికారి మరియు కార్యదర్శి, లోకల్ లైబ్రరీ అథారిటీ, శ్రీకాకుళం

ఫోన్ 32065
గ్రాన్డ్ ఇజాన్సి
కె. ఆర్. పురుషోత్తమ దాస్ అండ్ సన్సు, జాయల్స్
72 అంతస్తుల సీరి, మద్రాసు 3
పెద్దపట్టు రంగూన్ కమలాలు సీమ కమలాలమాదిరి మెరుపు గలవి మూడవ రకమును విస్తృతపరచబడుతుంది

దక్షిణ రైల్వే

టెండరు నోటీసు నెం. 52

డివిజనల్ సూపరింటెండెంట్, దక్షిణ రైల్వే, విజయవాడవారు క్రింద తెలిపిన పనులకు సీలుచేసిన టెండర్లను పంపగోరుచున్నారు.

పని నెం.	పని పేరు	పనియొక్క సుమారు విలువ	చెల్లించవలసిన ధరావతు సొమ్ము
		రూ	రూ.
1	విజయవాడ - వాల్తేరు సెక్షన్ నందు 415/0-1 మైలువద్దగల 510 అంతగు నంతెన (ప్రస్తుతపు 3 × 60' మరియు 2 × 27' జి) తిన × 5 × 60' గర్డరుతో నిర్మించుటకు మార్గము 6'-6" హెచ్చించుటకు అవసరమైన రీఅలైన్‌మెంటు మరియు రీ గ్రేడింగు పనులు చేయుటకు	4 00,000/-	12,000/-
2	దక్షిణ రైల్వేమీద విజయవాడ రైల్వే స్టేషన్ సమీపమునున్న కాజీపల్లి వద్ద బ్రాడ్ గేజ్ మరియు మీటర్ గేజ్ ట్రాక్ కనెక్షన్ మెంటుయార్డునకు 35'-0" విడి పుగల 10 టన్నుల గోలియత్ ఎలక్ట్రిక్ క్రేన్ నిర్మించి, సప్లయి చేసి, నిలబెట్టుటకు	1,30,000/-	3,900/-
3.	వాయుడుపేట - పెద్దపరిమి స్టేషనుల మధ్యగల 'సి' క్లాస్ స్టేషన్ (అయ్యవారిపాలెం)ను క్రాసింగ్ స్టేషనుగా మార్చుట	77,453/-	2,324/-
4	దొరవారిసత్రం - వాయుడుపేట స్టేషనుల మధ్యగల 'సి' క్లాస్ స్టేషన్ (మలబెల్లు)ను క్రాసింగ్ స్టేషనుగా మార్చుట	30,096/-	903/-
5	విజయవాడ - వాల్తేరు సెక్షనులో 424/1 నుండి 433/10 మైలు వరకు రైల్వే లైను పొడుగునా గల కంకర లోపమును భర్తీ చేయుటకు గాను 1½" సుండ్రని గ్రానైట్ రాతికంకర సప్లయి చేయుట.	1,86 483/-	5,594/-
6	విజయవాడ-వాల్తేరు సెక్షనులో రైలు మార్గము పొడుగునా గల కంకర గోటు భర్తీ చేయుటకై రాతికంకర పొడుగు స్టేషన్ యార్డునందు 1½" సుండ్రని గ్రానైటు కంకర సప్లయి చేయుటకు మరియు సెక్షనులో రైలు కెక్కించి పంపుట	66 178/-	1 985/-

గమనిక (1) టెండరు ఫారములు జారీ చేయుటకు ఆఖరు తేదీ 29-1-62 మ॥ 3 గంటలు
(2) చీఫ్ క్యాషియరీ, దక్షిణ రైల్వే, మద్రాసు, లేక డివిజనల్ కేషియర్, దక్షిణ రైల్వే, విజయవాడ వారికి డిపాజిట్ పొముక చెల్లించుటకు ఆఖరు తేదీ 30-1-62 మ॥ 12 గంటలు
(3) టెండరు ఫారములు అందుకొనుటకు ఆఖరు తేదీ 31-1-62 మ॥ 12 గంటలు
(4) టెండర్లు తెరచు తేదీ 31-1-62 మ॥ 2 గంటలు

డివిజనల్ కేషియర్, దక్షిణ రైల్వే, విజయవాడ లేక యీ రైల్వేలోని ఏ స్టేషను మాస్టరునకుగాని ఒక్కొక్క టెండరు ఫారం ఖరీదు (కేవలం రూ 10/- చెల్లించి పొందిన రసీదును చూపించి టెండరు ఫారములను, డివిజనల్ సూపరింటెండెంటు (వర్క్స్) దక్షిణ రైల్వే విజయవాడ, వారి ఆఫీసునుండి పొందవచ్చును టెండరు ఫారములు మార్చుకొనుటకు వీలులేదు ఇతర వివరములను టెండరు ఫారములో చూచి తెలిసికొనవచ్చును.

శాంతియుత పంథాలోనే చైనా పాక్ దురాక్రమణల నిర్మూలన

ప్రభుత్వ విధానానికి కాంగ్రెస్ ఆమోదం

గోవాపై చర్య పధాన లక్ష్యాలకు భిన్నంకాదని హామీ

త్రిశ్యపురి, జనవరి 5:

అక్రమంగాను, దౌర్జన్యంగాను, భారత భూభాగాలను ఆక్రమించుకుని వున్న చైనా, పాకిస్తాన్లను, ఆ ప్రాంతాలనుంచి ఖాళీ చేయించేందుకు శాంతియుత పరిష్కారాలు అన్వేషిస్తున్న భారతప్రభుత్వ విధానాలను బలపరుస్తూ భారత జాతీయ కాంగ్రెసు 67 వ మహాసభలకు సమర్పించే నిమిత్తం ముసాయిదా తీర్మానం ఒకటి రూపొందించబడింది కార్యవర్గం గత రాత్రే దీన్ని ఆమోదించింది

తీర్మానపాఠంలో ఇలా వున్నది

"పార్లమెంటు, ప్రజలు తీరుచు బలపరుస్తూ వచ్చిన భారత విదేశాంతవిధానానికి కాంగ్రెసు పూర్తిగా పలుకుతున్నది ఆయా జాతుల స్వాతంత్ర్యాన్ని సార్వభౌమత్వాన్ని గుర్తించడం, కూటాలతో చేరకుండా వుండటం సంప్రతింపులు-శాంతి పద్ధతులద్వారా అంతర్జాతీయ తగాదాలు పరిష్కరించుకోవడం, బలప్రయోగాన్ని అంతిమంచేయడం, ప్రాతిపదికగా కలిగివున్న ఈ విదేశాంతవిధానం సరియైనదని తేలిపోవడమేగాక గత కొద్ది సంవత్సరాలలోను ఇటీవల, గోవాలో జరిగిన పరిణామాలు ఈ విధానానికి భిన్నంకావు ఈ విషయం పై తీర్మానంలో పేర్కొనడమైనది"

"వివిధజాతులను, ప్రభుత్వాలను, నేడు అధికంగా పీడిస్తున్న సమస్యలు శాంతి-మానవాళి ఉనికి నిచుడు ప్రబలిన ఉద్రిక్తత, కనుపించిన ప్రమాదం, తీవ్రరూపం ధరించి సాయుధ ఘర్షణగా మారకుండుకు ప్రపంచ ప్రజలు పొందుతున్న ఆనందంలో కాంగ్రెసు కూడా పాలుపంచుకుంటున్నది అణుబాంబులు, తివిధులకు లోబడిన గట్టి ప్రపంచవ్యాప్త నిరాయుధీకరణ ఒక్కటే ఈ చిక్కులను పరిష్కరించగలదు నిరాయుధీకరణ సంప్రతింపులలో నిర్దిష్ట ప్రతిపాదన తొలగిపోయినందుకు కాంగ్రెసు హర్షిస్తున్నది"

"పలసల విముక్తి పట్ల ప్రపంచ ప్రజాభిప్రాయం అనుకూలంగా మారుతున్నందుకు కాంగ్రెసు ఆనందిస్తున్నది ఈ బలప్రయోగపై సమితి చేసిన తీర్మానాల వెంటనే అమలుపరచేందుకు ప్రయత్నించగల నమ్మకం కలదని విశ్వసిస్తున్నది"

"టాంగన్యికా స్వాతంత్ర్యం పొందడంపట్ల కాంగ్రెసు హర్షాతిరేకాలు వెల్లడిస్తున్నది అదేవిధంగా ప్రజలకు, ప్రభుత్వానికి, శుభాకాంక్షలు"

"అల్జీరియాలో బలప్రయోగాలు పాల్పడే యత్నం ఇంకా ఆగలేదు అయినా స్వాతంత్ర్యసిద్ధి ఇక ఎంతో దూరం లేదని కాంగ్రెసు దృఢవిశ్వాసం"

ఉంగుటూరులో వ్యవసాయ కళాశాల

శ్రీ మూర్తిరాజు కృషి

కాజేపల్లిగూడెం జనవరి 2 కాసవ సభ్యులు శ్రీ పి. హెచ్, ఎస్ ఆర్ పి మూర్తిరాజు ఉంగుటూరులో సర్వోదయ పురంలో నెలకొల్పదలచిన వర్కాలు జిల్లాల డెల్టా వ్యవసాయ కళాశాలను ప్రారంభించడానికి గణవరం పంచాయతీ సమితి నిర్ణయించింది తగిన వివరాలతో వర్కాలు జిల్లాలలోని సోదర సమితులకు విజ్ఞప్తి చేసింది ఈ సమితి పనూ వేశారావుకి శ్రీ వెంకట రామయ్య అధ్యక్షతన సమావేశం ఉంగుటూరు గ్రామీణ గృహ నిర్మాణ పథకంలో చేర్చాలని నిర్ణయించారు స్కూలు భవనాలు, ఆకేక విధంగా ఉపయోగించే మరొక భవనం, విత్తనాల క్షేత్రాలకు పదిఎకరాల స్థల సేకరణకు లక్షయాపాయలు అప్పు ఇవ్వించాలని కూడా ఈ సమితి వారు ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు (స్వ వి)

శ్రీ గోపాలరెడ్డి స్వస్థత

నెల్లూరు, జనవరి 4 కేంద్ర మంత్రి శ్రీ చెన్నారెడ్డి గోపాలరెడ్డి, ఉదర వ్యాధికి ఇక్కడ చికిత్సపొందుతున్నారు ఆయన కోలుకుంటున్నారని వేసు తెలియజేస్తోంది

న్యూయార్క్ ప్రత్తిమార్కెట్

న్యూయార్కు, జనవరి 4: మార్చి పాయిదా ధరలు తనెనె ఇలా వున్నవి

ప్రారంభం ధర	34 06
ముగింపు ధర	34 24

బొంబాయి మార్కెటు

బొంబాయి, జనవరి 5

వెండి రేటి	రు 210 80
బంగారం రేటి	రు 118 95
నవరత్న	రు. 97 25

పొదుపు ఉద్యమం

కృష్ణాజిల్లాలో ప్రత్యేక కృషి

విజయవాడ జనవరి 4 జాతీయ పొదుపు ఉద్యమపథకం, బహుమతి కాండులకింద పెట్టుబడులను పెంచడానికి నిన్నను కృష్ణాజిల్లాలో ప్రత్యేక మైన కృషి ప్రారంభమైంది 15 రోజుల పాటు ఈ ప్రచారానికి జిల్లా కలక్టరు డాక్టర్ రాంకోటేశ్వరరావు నిన్నను మచిలీపట్టణంలో ప్రారంభోత్సవం చేశారు

1960 61 లో జరిగిన స్వల్ప మొత్తాల పొదుపు ఉద్యమంలో రాష్ట్రం మొత్తంమీద కృష్ణాజిల్లాది రెండవ స్థానం కోటిరూపాయల కోటాను నిర్ణయించగా 56 లక్షలు పోగరణ జరిగింది

విజయవాడలో నేరాల పరిస్థితి

ప్రజల సహకారానికి అధికారుల విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, జనవరి 8 1961 వ సంవత్సరంలో విజయవాడ పట్టణంలో జరిగిన హత్యలు జరిగాయనీ, ఇందులో ఒక నేరంలో ముద్దాయి ఆత్మహత్యకు పాల్పడ్డాడనీ, తక్కిన ముగ్గురికీ శిక్ష విధించబడినదనీ కృష్ణాజిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ సుబ్రహ్మణ్యదాలీ పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో తెలిపారు

ఇళ్లకు కన్నాలు వేయడంలో పెద్ద నేరాలు మూడు, దొంగతనాలు మూడు జరిగాయి వీటిలో రెండేసి నేరాలకు శిక్ష విధించబడింది. తక్కిన కేసులు గుర్తించనేకపోయారు

మూకదాడులు 1960 లో 22 కాగా 61 లో యివి 28 అయ్యాయి మూడు నేరాలకు శిక్ష పడింది ఇంకా 20 కేసులలో ఉన్నాయి పట్టణంలో 48 రౌడీలను పట్టుకొన్నారు వీరిలో 84 మంది సత్ప్రవర్తనకు హామీ యిచ్చారు వ్యభిచారనిరోధక చట్టంక్రింద 850 స్త్రీలను పట్టుకొన్నారు 1960 లో 218 మందిని పట్టుకున్నారు

మోటారువాహన చట్టంక్రింద 8025 కేసులు నమోదుకాగా 2809 నేరాలు కనుగొనబడ్డాయి కాలక్షేపమార్కెట్ నేరాలు 8044 నమోదు అయ్యాయి 1721 కనుగొనబడ్డాయి

లైసెన్సులు లేకుండా తిరిగే పదిటాక్సీలను పట్టుకున్నారు దీని ఫలితంగా యజమానులు 45 మోటార్లను స్వచ్ఛందంగా టాక్సీలుగా రిజిస్టరుచేసి కొన్నారు గత ఆరోబడులో కంట్రోల్ రూమును ప్రారంభించి, రౌడీజంకు పేరెక్కిన ప్రాంతాలలో పోలీస్ వాచ్ ప్రవేశపెట్టిన తర్వాత నేరాలు తగ్గుముఖం పట్టాయనీ, ఆర్థికబాధ నుంచి మూకదాడులు జరగకేపనీ శ్రీ ఆర్ తెలిపారు మొదటి 9 నెలల్లోనూ ఆఖరు మూడు నెలల్లోను దొంగతనాలు తగ్గాయి

తాము అభిలషిస్తున్న సహకారం (ప్రజలవద్దనుండి లభ్యం కావడంలేదని ఒక పక్షానికు ఆయన సహనాధాసంచెప్పారు పోలీసులు తెలు పోవలసేనీ, వారిలో విశ్వాసం ఉంచవలసినదనీ ఆయన పౌరులకు విజ్ఞప్తి చేశారు

ఎన్నికల సమయంలో జిల్లాలో ప్రశాంతి పరిస్థితిని నిలబెట్టేందుకుఅన్ని పార్టీల నాయకులతోను ఒక సమావేశాన్ని జరపాలని సూపరింటెండెంటు భావిస్తున్నారు

పట్టణ డిప్యూటీ సూపరింటెండెంటు శ్రీ సుందరరామరెడ్డిపూడా నేటి సమావేశంలో పాల్గొన్నారు

జిల్లా హీరమండలం గ్రామంలో మోతేంగికాలవ్న జ్ఞాపకార్థం, ఆటలపోటీలు జరపబడును అంగుళూ శ్రీకాకుళం, విశాఖజిల్లాలు పాల్గొనవచ్చును గెలుపొందిన ప్రతిటీముకు రోలింగు కప్పును విడి, విడిగా కప్పులున్ను యివ్వబడును పోటీలు జనవరి 8, 9, 10 తేదీలలో జరుగును

సుగరూ చేశారు ముఖ్యంగా రెండవ ఇన్నింగ్స్ అంత్యదశలో ఉమ్రీగర్ అద్భుతి యుక్తి తింత్రము ప్రదర్శించారు

మద్రాసు టెస్టుకు తాత్కాలికంగా ఎన్నికైన ఆటగాళ్ళు పేర్లివి

శ్రీయుతులు ఎన్ కె కంట్రాక్టర్ (కెప్టెన్)
ఎమ్ ఎల్ జయసింహా
పి ఆర్ ఉమ్రీగర్
బి ఎల్ మంజ్రేకర్
సి జి బోర్డే
పలీం దురాని
ఆర్ బి దేశాయ్
బి రంజానే
పి రాయ్
ఎఫ్ ఎమ్ ఇంజినీర్
పటౌడీ నవాబ్
ఇ ఎ ఎస్ ప్రసన్న
ఆర్ జి నడ్కర్ణి
బి శ్రీ సుందరమ్
డి ఎన్ సర్దేశాయ్
ఎ ఎల్ అప్టే

ఎమ్ సి సి మొదటి బిగ్ బిగ్ క్రికెట్ క్లబ్ తరపున కె టి ముర్రి, కాలులో ఒక వరం కాదపెట్టుకున్నందున అవకపవ్ అవసరమై ఇంగ్లండునుకు తిరిగి పోదురున్నారు

పాట్నాలో శ్రీ నెహ్రూకు బాల్గవ టెస్టులో భారత్ విజయం సూచించి చెప్పగా "భారతీయులు గెలిచారు సంతోషం" అని జవాబిచ్చారు

క్రికెట్ కాకు లన్నింటిలోను విశిష్ట ప్రజ్ఞ చూపి, మంచి ఎత్తుగడతో, తింత్రంతో, వ్యూహంతో ఇంగ్లండు టెస్టును భారత్ గెలుచుకొన్నది.

11 సంవత్సరాలక్రితం మద్రాసు చేపాక్‌లో ఇంగ్లండును భారత్ మొదటి సారి ఓడించింది దరిమిలా రెండుసార్లకు 28 మ్యాచీలు జరిగినవి కలకత్తా విజయం (ఇంగ్లండు కై భారత్‌కు) రెండవది

భారత్ టెస్ట్ క్రికెట్ రంగంలో 1932 లో ప్రవేశించింది మొదటి పోలార్డ్‌లో (ఇంగ్లండుతో) జరిగినది ఇంతవరకు భారతజట్టు పై ఇంగ్లండు 15 టెస్టులలో గెలుపొందినది 11 "డ్రా" అయినవి. రెండు భారత్ గెలుచుకొన్నది

కలకత్తా టెస్టులో శ్రీ దురాని 66 పరుగులకు మూడు వికెట్లు పడ్డపరచి ఇంగ్లండు పతనానికి ప్రధాన కారకుడైనాడు

పూర్వపు భారతి కెప్టెన్ శ్రీ లాలా అమర్‌నాథ్ శ్రీ దురాని, శ్రీ ఉమ్రీగర్ ల ప్రజ్ఞను కొనియాడారు

బ్రిటిష్ పత్రికలు భారతి విజయాన్ని కొనియాడుతూ ఇంగ్లండు క్రికెట్ రవి కాంతి తగ్గుతున్నదని విమర్శించినవి

ఇంతవరకు జరిగిన కాలుగు టెస్టు పోటీలలో మూడు "డ్రా" అయినవి, కాల్గవదానిని భారత్ గెలుచుకొన్నది అవిధంగా భారత్ ఒక్కమ్యాచీ లాభంలో వుంది.

"టాస్" (నాణెము బొమ్మ-బొరుసు వేయడం) గెల్చుకొనడంలో అదృష్టం ఇంగ్లండు గొప్ప బ్యాట్స్‌మన్‌లో రిచర్డ్సన్ డెక్స్టర్ తప్ప తక్కినవారు స్పిన్ బౌలింగ్‌కునుదులు తిరిగి పడిపోవడం, ఆటసాగుతున్న కొద్దీ ఆటస్థల ముఖ్యభాగం బౌలరులకు అనుకూలంగా తిరగడం భారత్ విజయానికి ముఖ్యంగా దోహదమిచ్చినవి

బెంగుళూరులో జనవరి ఆరవ తేదీ శనివారంనుంచి మూడు రోజులపాటు ఎమ్ సి సి (ఇంగ్లండు)దక్షిణాదుల జట్టులకు క్రికెట్ పోటీ జరుగుతుంది

మద్రాసు పై ఆంధ్ర విజయం

జాతీయ ఫుట్ బాల్ పోటీలలో

బొంబాయి, జనవరి 4 నేడిక్కడ పూపరేజీలో జాతీయ ఫుట్ బాల్ పోటీల దక్షిణమండలం ఫైనల్ మ్యాచులలో ఆంధ్రప్రదేశ్ మద్రాసుపై 3-0 గోలులతో విజయం సాధించింది

విరామ సమయానికి ఆంధ్ర 1-0 గోలులో ఆధిక్యతి వహించివున్నది

ఆంధ్రజట్టులో కిందిఆటగాళ్లు కలరు

అసదీ, గెడ్డి, వయాం, పాట్రిక్, కలీమ్, అప్పల్, జఫరీ, లోకబాధన్, సత్యనారాయణ, బాల్చికర్, యూసఫ్

ఇదే మద్రాసు చివరిపోటీ మూడు మ్యాచీలలో ఒక్కదానిలో మాత్రమే గెలుపొందింది

హీరమండలంలో ఆటల పోటీలు

హీరమండలం, జనవరి 1 శ్రీకాకుళం

రాష్ట్రప్రాథమిక పాఠశాలల్లో మధ్యాహ్న భోజన వసతి

అమెరికా నుంచి కోటి రూపాయల ఆర్థిక సహాయం. విద్యామంత్రి వెల్లడి

పాలకొల్లు, జనవరి 3 విద్యామంత్రి శ్రీ పట్టాభి రామారావు ఇక్కడ జరిగిన సభలో ప్రసంగిస్తూ నిర్బంధ ప్రాథమిక విద్యావిధానాన్ని అమలు జరుపుతున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం త్వరలో పేదమూరు ఒక కోటి రూపాయలవరకు అమెరికా చేయగల ద్రవ్యసహాయంతో ఉచిత మధ్యాహ్న భోజనవసతి పథకాన్ని అమలుజరపనున్నదని వెల్లడించారు

ప్రభుత్వం దృష్టి గ్రామాలమీదకు మరలిందని, గ్రామీణుల కనీసపు అవసరాలు తీర్చడానికి అది తగినకృషి చేస్తున్నదని, నిర్బంధ ప్రాథమిక విద్యా వ్యాప్తికి తృతీయ ప్రణాళికాకాలంలో ఆంధ్రప్రదేశ్ లో 80 కోట్ల రూపాయల వరకు ఖర్చుకాగలదని చెప్పారు

కపిలేశ్వరపురం పంచాయతీ సమితికి చెందిన ఏడిద, ఆలమూరు, పామర్రు గ్రామాలకు విద్యామంత్రి శ్రీ పట్టాభిరామారావు, ఆర్థికమంత్రి శ్రీ కొసు బ్రహ్మానందరెడ్డి డిశంబరు 23,24 తేదీలలో వచ్చారు

ఏడిదలో కొత్తగా ఏర్పాటైన పశువుల ఆసుపత్రికి మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రారంభోత్సవం చేశారు సభకు మంత్రి శ్రీ పట్టాభిరామారావు అధ్యక్షత వహించారు శ్రీయుతులు బిక్కిన వెంకటరత్నం (ఎం ఎల్ సి) పుండవల్లి సత్యనారాయణ (ఎం ఎల్ సి) తేలిలి లక్ష్మీనారాయణరెడ్డి (ఎం ఎల్ ఎ) పెక్కుమంది ఉద్యోగులు మంత్రుల వెంట ఈ పర్యటనలో పాల్గొన్నారు

ఆలమూరులో సమితి ప్రాథమికోన్నత పాఠశాల విస్తరణ భవనానికి శ్రీ బ్రహ్మానందరెడ్డి శంకుస్థాపన చేశారు సభకు శ్రీ పురాణ పండ రామమూర్తి అధ్యక్షత వహించారు విద్యామంత్రి జ్ఞాపికలను అభినందించారు.

పామర్రులో మంత్రులను శ్రీ బిక్కిన వెంకటరత్నం గారిని, జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ తోట రామస్వామి గారిని వైభవంగా ఊరేగించిన పిమ్మట ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి ఆర్థిక మంత్రి ప్రారంభోత్సవంచేశారు విద్యామంత్రి ఆరోగ్యకేంద్ర భవనానికి శంకుస్థాపన చేశారు శ్రీ బిక్కిన వెంకటరత్నం బాల కవాకార పరిషత్ సంఘ గిడ్డంగులకు శంకుస్థాపన జరిపారు సభకు శ్రీ తోట రామస్వామి అధ్యక్షత వహించారు శ్రీ చిట్టూరి పర్వతాయుడు అభినందనాలతో సభ ముగిసింది

ఉన్నతస్థాయి నివేదిక

మార్చివరకు వెల్లడికాదు

హైదరాబాదు, జన 4: గ్రామోద్యోగుల సమస్యకు సంబంధించి, శ్రీ ఉన్నికృష్ణ సంఘం ప్రభుత్వానికి సమర్పించిన నివేదిక ఫిబ్రవరి ఆఖరువరకూ వెల్లడికాదని, అధికారవర్గాలలో విచారించగా తెలిసింది

ఈ నివేదిక అమలు జరిపితే కలిగే ఫలితాలను గురించి ప్రభుత్వం ఇంకా తుల్లంగా పరిశీలిస్తోందని ఫిబ్రవరిలేదా మార్చిలోగాని తుది నిర్ణయం చేయదని తెలుస్తోంది

గ్రామోద్యోగుల ఉద్యమం

పశ్చిమగోదావరి జిల్లాలో కొనసాగుతున్నట్టు ప్రకటన

తాడేపల్లిగూడెం, జనవరి 4 పశ్చిమ గోదావరిజిల్లా గ్రామాధికారుల సంఘం అధ్యక్షుడు శ్రీ తిల్లా ప్రగడ రామారావు పేటిరాత్రి ఇక్కడ మాట్లాడుతూ జనవరి ఒకటినుంచి ఏలూరు, తాడేపల్లిగూడెం, చింతలపూడి, నర్సాపురం, భీమవరం, పోలవరం తాలూకాలలో పూర్తిగాను, పోలవరంలో కొంతవరకు గ్రామాధికారులు ప్రభుత్వంలో సహాయ నిరాకరణ జరుపుతూ ప్రదర్శనగా కొనసాగిస్తున్నారని చెప్పారు, సంఘప్రచార కార్యదర్శి శ్రీ జి యం వారాయణరావు మాట్లాడుతూ తాడేపల్లిగూడెం తాలూకాలో పందమంది గ్రామ ముఖసులు, 134 మంది గ్రామ కరణాలు, 820 మంది గ్రామ సహాయకులు సహాయ నిరాకరణ చేస్తున్నారని చెప్పారు స్వ వి

చోడవరం తాలూకా

చోడవరం, జనవరి 2: రాష్ట్ర గ్రామోద్యోగ సంఘ ఆదేశానుసారం విశాఖపట్నంజిల్లా చోడవరంతాలూకా గ్రామోద్యోగులంతా నిన్నటినుండి సహాయ నిరాకరణోద్యమం ప్రారంభించారు గ్రామోద్యోగులందరూ తమ తమ పనులకు హాజరుకాలేదు ప్రభుత్వం చేసే తమ కోర్కెల పరిష్కారానికు గ్రామోద్యోగులు ఈ తర్యి తీసుకున్నారు

ఉన్నతస్థాయి నివేదిక

మార్చివరకు వెల్లడికాదు

హైదరాబాదు, జన 4: గ్రామోద్యోగుల సమస్యకు సంబంధించి, శ్రీ ఉన్నికృష్ణ సంఘం ప్రభుత్వానికి సమర్పించిన నివేదిక ఫిబ్రవరి ఆఖరువరకూ వెల్లడికాదని, అధికారవర్గాలలో విచారించగా తెలిసింది

ఈ నివేదిక అమలు జరిపితే కలిగే ఫలితాలను గురించి ప్రభుత్వం ఇంకా తుల్లంగా పరిశీలిస్తోందని ఫిబ్రవరిలేదా మార్చిలోగాని తుది నిర్ణయం చేయదని తెలుస్తోంది

పామర్రు, జనవరి 3 విద్యామంత్రి శ్రీ పట్టాభి రామారావు ఇక్కడ జరిగిన సభలో ప్రసంగిస్తూ నిర్బంధ ప్రాథమిక విద్యావిధానాన్ని అమలు జరుపుతున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం త్వరలో పేదమూరు ఒక కోటి రూపాయలవరకు అమెరికా చేయగల ద్రవ్యసహాయంతో ఉచిత మధ్యాహ్న భోజనపథకం అమలుజరపనున్నదని వెల్లడించారు

ప్రభుత్వం దృష్టి గ్రామాలమీదకు మరలిందని, గ్రామీణుల కనీసపు అవసరాలు తీర్చడానికి అది తగినకృషి చేస్తున్నదని, నిర్బంధ ప్రాథమిక విద్యా వ్యాప్తికి తృతీయ ప్రణాళికాకాలంలో ఆంధ్రప్రదేశ్ లో 80 కోట్ల రూపాయల వరకు ఖర్చుకాగలదని చెప్పారు

కపిలేశ్వరపురం పంచాయతీ సమితికి చెందిన ఏడిద, ఆలమూరు, పామర్రు గ్రామాలకు విద్యామంత్రి శ్రీ పట్టాభిరామారావు, ఆర్థికమంత్రి శ్రీ కొసు బ్రహ్మానందరెడ్డి డిశంబరు 23,24 తేదీలలో వచ్చారు

ఏడిదలో కొత్తగా ఏర్పాటైన పశువుల ఆసుపత్రికి మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రారంభోత్సవం చేశారు సభకు మంత్రి శ్రీ పట్టాభిరామారావు అధ్యక్షత వహించారు శ్రీయుతులు బిక్కిన వెంకటరత్నం (ఎం ఎల్ సి) పుండవల్లి సత్యనారాయణ (ఎం ఎల్ సి) తేలిలి లక్ష్మీనారాయణరెడ్డి (ఎం ఎల్ ఎ) పెక్కుమంది ఉద్యోగులు మంత్రుల వెంట ఈ పర్యటనలో పాల్గొన్నారు

ఆలమూరులో సమితి ప్రాథమికోన్నత పాఠశాల విస్తరణ భవనానికి శ్రీ బ్రహ్మానందరెడ్డి శంకుస్థాపన చేశారు సభకు శ్రీ పురాణ పండ రామమూర్తి అధ్యక్షత వహించారు విద్యామంత్రి జ్ఞాపికలను అభినందించారు.

పామర్రులో మంత్రులను శ్రీ బిక్కిన వెంకటరత్నం గారిని, జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ తోట రామస్వామి గారిని వైభవంగా ఊరేగించిన పిమ్మట ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి ఆర్థిక మంత్రి ప్రారంభోత్సవంచేశారు విద్యామంత్రి ఆరోగ్యకేంద్ర భవనానికి శంకుస్థాపన చేశారు శ్రీ బిక్కిన వెంకటరత్నం బాల కవాకార పరిషత్ సంఘ గిడ్డంగులకు శంకుస్థాపన జరిపారు సభకు శ్రీ తోట రామస్వామి అధ్యక్షత వహించారు శ్రీ చిట్టూరి పర్వతాయుడు అభినందనాలతో సభ ముగిసింది

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ: 7; మ: 1-50; సా: 7, ఆంగ్లంలో వార్తలు: ఉ: 8 మ: 1-30 సా: 6; రా: 9]

ఆదివారం, జనవరి 7

హైదరాబాద్ (ఎ)

(211 8, 60 98 మీ)

ఉ॥ 6 30 సుప్రభాత్ అండాళ్ తిరుప్పావై 6-35 భక్తిరంజని (విజయవాడనుండి రిలే) 6 55 కార్యక్రమ వివరణ 7-15 సంగీత శిక్షణ (విజయవాడ నుండి రిలే) 7-30అమరవాణి సంస్కృతి కార్యక్రమం 7-45 వి యూ గార్జార్-ఖయాల్ జాన్‌పురి 8-15 హిందీ 8-30 ఇండియన్ మార్ట్యూన్స్ 8-35 సుబ్బ సంగీత్ 8 45 పిల్లలకు పాటలు 9-00 బచ్చోం కేలియే

మ॥ 12-30 చిత్రజగత్ 1-00రంగవల్లి మల కార్యక్రమము గృహ పరిశ్రమలు 2-00 ప్రాంతీయ సుగమ్ సంగీత్ 4-10 ఉ వా 2-20 బాలచిరోదం పిల్లల కార్యక్రమము 3-00 వరదయ్య సంగీత రూపకము 4 00 వాతావరణ సూచన

సా॥ 6-00 సాయిక ప్రకటనలు 6-05 ప్రాం వా 6-15 'పరకవాణి' ఆంధ్ర వాఙ్మయచరిత్ర 7-15 కన్నడ శ్రోతలకు 7-30 వాటిక (ఉర్దూ) 8-00 చిత్రసీమ 8-30 వి యూ గార్జార్-ఖయాల్ 9 15 ఉ వా 9 30 వార్తా వాహిని 9-45 వి యూ రంజార్ ఖయాల్ 10-00 జాతీయ రూపక కార్యక్రమము 10 30 ప్రసార సమాప్తి

హైదరాబాదు (బి)

(60 12 మీటర్లు)

ఉ॥ 6 30 ఎబలె 7-45 ప్రసార సమాప్తి

(49 02 మీటర్లు)

8-00 ఎబలె 8-30 వాస్తా కృష్ణమూర్తి వీణ

(42 03 మీటర్లు)

మ॥ 12 30 ఎ బలె 2-10 శాస్త్రీయ సంగీతం 2 20 ఎ బలె 4-00 వాతావరణ సూచన,

(50 12 మీటర్లు)

సా॥ 6 00 ఎ బలె 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7 15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 వాహ కృష్ణమూర్తి వీణ 8 00 ఎ బలె 9-15 రంగలక్

'జాతి ఆశలను, ఆశయాలను విశ్వవిద్యాలయాలు ప్రతిబింబించాలి'

తిరుపతిలో గౌరవపట్టం స్వీకరిస్తూ ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ ఉద్బోధ

ఇంజనీర్లలో అసమర్థత, అవినీతి ఖండన

(ఆంధ్రపత్రిక ప్రత్యేక ప్రతినిధి) తిరుపతి, జనవరి 4

"పౌరవిజ్ఞానము, సాంఘిక బాధ్యత దేశభక్తిని పెంపొందించవలసిన బాధ్యత మన విశ్వవిద్యాలయాలపైన వున్నది. ఈ విశ్వవిద్యాలయం వైష్ణవాచార్యుల బోధనలను అమలు జరపడానికి కృషి చేయగలదని ఆశిస్తున్నాను అని ఉపరాష్ట్రపతి డాక్టరు సర్వేపల్లి రాధాకృష్ణ చెప్పారు.

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఇవాళ సాయంత్రము విశ్వవిద్యాలయం ఆవరణలో ప్రత్యేక స్నాతకోత్సవము జరిపి ఉపరాష్ట్రపతికి గౌరవ డాక్టరు బిరుదము ఇచ్చారు. పుత్రవానికి ధాన్సలర్ శ్రీ భీమసేన్ నిచారి అధ్యక్షత వహించారు.

విశ్వ విద్యాలయం ఉపాధ్యక్షుడు డాక్టర్ ఎస్ గోవిందరాజులు సదస్యులకు పరిచయం చేస్తూ డాక్టర్ రాధాకృష్ణ మహా విద్యావేత్త మహా వేదాంతి గొప్ప రాజనీతి వేత్తయనీ పాండిత్య ప్రతిభ కలవారనీ ప్రశంసించారు.

అంతకు పూర్వము డాక్టరు రాధాకృష్ణ విశ్వవిద్యాలయం అడిటోరియంకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భమున్నూ ఆస్థానోత్సవ మందిరంలో జరిగిన సభలోనూ మాట్లాడుతూ డాక్టర్ గోవిందరాజులవారు సంపత్తి తిక్కువ అయినా ప్రజలు, దేవస్థానము విశ్వవిద్యాలయ విశాల సంఘం కేంద్ర ప్రభుత్వము, రాష్ట్ర ప్రభుత్వముల సహకారముతో విశ్వవిద్యాలయం అనేక భవనాలను నిర్మించ గలుగుతోందని అన్నారు.

"విశ్వ విద్యాలయంలో ప్రస్తుతము 15 పోస్టు గ్రాడ్యుయేట్ తరగతులున్నాయి. ఇదివరకే వైద్యము వ్యవసాయం, పశువైద్యకళాశాలలవి కూడా ఇక్కడ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేయడమైనది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నాము. ఇక్కడి అనేక విషయాలలో లోపాలు జరుగుతోంది విశ్వవిద్యాలయం డిగ్రీ కళలం ఉద్యోగానికి ఫ్యాక్టరీ కాకూడదు విద్య వ్యక్తిత్వాన్ని పెంపొందించేదిగా వుండాలి. మన పరిశ్రమలు వృద్ధి కావాలంటే ముక్కుపగిలి పెట్టు పరీక్షలు ప్రాణులు కావడమే గాక ఏమి చదువుతున్నదీ తెలుసుకోవాలి, ఇవ్వాళ ఉదయం కేంద్ర విద్యామంత్రి డాక్టర్ కె యల్ శ్రీమాలీ స్టేడియంకు శంకుస్థాపన చేశారు. ఇప్పుడు ఉపరాష్ట్రపతి పూర్వాదియి పేపర్ నిర్మాణము విద్యార్థులకు ఉపయోగించే దిగువుల సంబంధము లేని కార్యక్రమంలో ఒకటే కంగీత నృత్యకళాశాలను స్థాపించి పందుకు దేశమంతటా వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నాము. ఆడిటోరియం నిర్మాణముతో మరొక ముఖ్య అవసరము తీరబోగలదని భావిస్తున్నాము' అని డాక్టర్ గోవిందరాజుల అన్నారు.

తిరుమల తిరుపతి దేవస్థానము అధ్యక్షుడు శ్రీ పి యస్ అప్పారావు మాట్లాడుతూ నవిద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపినము అత్యావశ్యకమని గ్రహించి ఉపాధ్యాయిని కోరికపై దేవస్థానము వారు యూనివర్సిటీ లక్షిలరూపాయలు నిరి కేటాయించారు. కేడుగాలు, సహకారాలు, కళలను పోషించవలసిన బాధ్యతనిచ్చి విశ్వవిద్యాలయాలపైనున్నది, ఇల్లంటి కార్యక్రమాలు ఈ విధముగా జరపే పక్షంలో గీస్తూ వుండటము దేవస్థానము వారి లక్ష్యము" అని చెప్పారు.

విద్యామంత్రి శ్రీ ఎస్ బి పి పట్టాభిరామారావు అధ్యక్షోపన్యాసములో ఇటీవలనే ఏర్పడిన విశ్వ విద్యాలయం శీఘ్రంగా అభివృద్ధి అవుతోందని అన్నారు.

"అడిటోరియంకు శంకుస్థాపన ఉపరాష్ట్రపతిద్వారా జరిగెడము మన అదృష్టము వారి ఆశీస్సులతో ఏర్పడుతున్న ఈ భవనము చిరకాలము నిలవగలదని ఆశిస్తున్నానని రాష్ట్ర విద్యామంత్రి చెప్పారు.

ఆ తరువాత డాక్టర్ రాధాకృష్ణ మాట్లాడుతూ గతి ఏడు సంవత్సరాలలో విశ్వవిద్యాలయంలో జరిగిన అభివృద్ధిని ప్రశంసించారు. వారు ఇంకా ఇలా చెప్పారు "జాతి తరగతులను ప్రారంభిస్తున్నారు. కొత్త సంస్థలను ఏర్పాటు చేస్తున్నారు. మీ ఉపాధ్యాయిని అభినందిస్తున్నాను. మీ ఉపాధ్యాయులు అభివృద్ధికి కొనసాగుతూ వుండాలి. అంగుబలము విభేదాలను విస్మరించి పట్టణము అభివృద్ధికి పర్యటలు కృషి చేయాలి అని ఉపరాష్ట్రపతి ఉద్బోధించారు.

ఉపాధ్యాయుడు శ్రీ పి సుబ్రహ్మణ్యం వందనసమర్పణ చేశారు.

డాక్టర్ రాధాకృష్ణన్ నిన్న రాత్రి ప్రత్యేక రైలులో రేణిగుంట నగరానికి గవర్నరు శ్రీ భీమ సేన్ సచార్, విద్యామంత్రి శ్రీ పట్టాభి రామారావు కలెక్టరు శ్రీ కె రామారావు, పోలీసు సూపరింటెండెంటు శ్రీ పంపత్తు ఇవాళ ఉదయం ఉపరాష్ట్రపతి నిలయం సందర్శించారు. అతిథిగా ఉపరాష్ట్రపతి చిత్తూరు జిల్లా పోలీసుల గౌరవాభివందనము స్వీకరించారు.

డాక్టర్ రాధాకృష్ణ సపరివారముగా తిరుమలకొండ వెంకటేశ్వరస్వామిని ఆరాధించి తిరుగు బంగళాకు తిరిగివచ్చారు. అక్కడి దేవస్థానము ధర్మకర్తలు వారికి పరిచయం చేయబడ్డారు.

చిత్రపటా విష్కరణ

"మనము నిర్వహించే సర్వవ్యవహారాలకు సహకారము ప్రాతిపదికగా వుండాలని" ఉపరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణ చెప్పారు.

డాక్టర్ రాధాకృష్ణ ఇవాళ ఉదయం పట్టణ సహకార బ్యాంకు ఆవరణలో బ్యాంకు సంస్థాపక అధ్యక్షుడు న్యాయవాది అయిన శ్రీ యం వెంకటకృష్ణమాచారి చిత్రపటమును ఆవిష్కరించారు. బ్యాంకు అధ్యక్షుడు శ్రీ పి రాధాపతి స్వాగతము చెప్పారు.

"వెంకటకృష్ణమాచారి బాబు నీవు ఊరి మా పెద్దన్న గారికి మంచి స్నేహితుడు యిన రంగు నేను వారిని బాగా ఎరుగుదును, పొరబడినితిలో బాగా ఉన్నతిస్థాయిని అంగుకున్నారు ఈ బ్యాంకుకు వారు చేసిన సేవను మీ అధ్యక్షులు వివరించారు. శ్రీ కృష్ణమాచారి సహకారవాదియే గాక దేశభక్తులు ప్రజాసంస్థలకు ఎల్లా సేవ చేయాలో ఈ చిత్రపటము మనకు జ్ఞాపకము చేస్తూ వుండగలదని ఆశిస్తున్నాను. ఈ వాడ ప్రధానము కావలసింది సహకారంగాని స్పర్థ కాదు సర్వ వ్యవహారాలకు సహకారము పునాదిగా వుండాలి" అని డాక్టర్ రాధాకృష్ణ చెప్పారు.

శ్రీ యం కృష్ణ స్వామి మహా జాతీయ బ్యాంకు ఉపాధ్యక్షుడు శ్రీ పి ఏస్ సుబ్బారెడ్డి వందన సమర్పణ చేశారు.

పాట్నాలో కాంగ్రెసు అధ్యక్షుని ఊరేగింపు సమయంలో శ్రీ సంజీవరెడ్డి, శ్రీ జగజీవనరాం

తృతీయప్రణాళిక ఆమలుకు స్థిరమైన ప్రభుత్వం అవసరం

కాంగ్రెస్‌ద్వారానేఅదిసాధ్యమనిస్పష్టీకరణ: ఎన్నికల ప్రణాళిక తీర్మానానికి ఆమోదం

శ్రీకృష్ణపురి, జనవరి 5. కాంగ్రెసు ఎన్నికల ప్రణాళికను విషయ నిర్ణయ సభ ఇవాళ ఆమోదించింది. తీర్మాన పాఠంలో ఇలా పేర్కొనబడింది

నిరుడు భువనేశ్వరులో ఆమోదించబడిన తీర్మాన స్ఫూర్తిని అనుసరించి అఖిల భారత కాంగ్రెస్ సంఘం ఎన్నికల ప్రణాళికను రూపొందించి గత అక్టోబరులో మధురలో దానికి తుదిరూపం ఇచ్చింది ఆ ప్రణాళికను ఈ కాంగ్రెసు సమావేశం ఆమోదిస్తున్నది"

"సమైక్య, కులమతరహిత భారతదేశ కాంగ్రెసు లక్ష్యం ఇది దేశ సుస్థిరతకు, పురోభివృద్ధికి ముఖ్యం ఈ లక్ష్యసాధనకు ప్రజాస్వామ్య సామ్యవాద సమాజమూలాల ఆధారం కావాలి గత 14 ఏండ్లపాలన, రెండు ప్రణాళికలు, దేశాన్ని ఆదుకునే పడిపోయాయి ఈ కాలంలో పరిపాలన ప్రజలకు దీలయినంత సన్నిహితం చేయాలని ప్రయత్నించింది తత్ఫలితంగా పంచాయతీ రాజ్యం అవతరించింది దేశ ఆర్థికవ్యవస్థ ప్రాతిపదికను విస్తృతంచేసి బలపరచడం జరిగింది జీవనపరిస్థితులు అభివృద్ధి గావించుకోవడానికి, ఇతోధిక అవకాశాలను ప్రజలకు కలిగించడానికి ప్రయత్నాలు తీరిగాయి విజ్ఞానికి భారతదేశ పరిస్థితుల దృష్ట్యా ఇప్పటికి బాధించబడిన అభివృద్ధి చెప్పుకోతగినది"

"పథకము, ద్వితీయ, ప్రణాళికలు ఈ లక్ష్యసాధన దృష్టితోనే రూపొందించబడినవి తృతీయ ప్రణాళిక దేశాన్ని అభ్యుదయఉధాన మురింత త్వరగా నడిపించుకుపోతుంది"

"గత రెండు ప్రణాళికలు అమలు జరిగాయంటే అందుకు కారణం ప్రజల సహకారం కాంగ్రెసుకు బాగా లభించడమే కేంద్రంలోను, రాష్ట్రాలలోను, కాంగ్రెసుకు తిరిగి అధికారం కట్టగిందడంవల్లనే బాధ్యమయింది కనుక తృతీయప్రణాళికను జయప్రదంగా అమలు చేయాలంటే స్థిరమయిన, సమర్థత, కలిగిన ప్రభుత్వం అవసరం ఈ పని ప్రస్తుత పరిస్థితుల్లో కాంగ్రెసు చేయగలదు దేశం ఆర్థికంగా స్వయం కృషిపై నిలబడగలిగేందుకు కాంగ్రెసు కృషి చేస్తున్నది'

"కుల సంప్రదాయాలకు తగిన విలువల పరిరక్షణకు కూడా కాంగ్రెసు కృషి చేస్తున్నది గత 15 ఏండ్లలోను ఈ విలువలు కొన్ని దెబ్బతిన్నవి కుల మత ధోరణులు పైకి వచ్చాయి ఈ అభ్యుదయ విరోధకతలను పెకలించి వేయాలి ఇవి దేశాభివృద్ధిని విరోధిస్తాయి ఒకజాతిగా వున్న గలగాలంటే, భావ సమైక్యత సాధించబడాలి కాంగ్రెసు ఇందుకు దీక్ష బూనింది ప్రజా సహకారం అర్థిస్తున్నది"

"కనుక వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ తనకు కప్పగించబడిన చరిత్రాత్మకమైన బాధ్యతను నిర్వహించుకు కృషి చేసేందుకు గాను, ప్రజలు కాంగ్రెసుకు అండగా నిలుబడాలి"

"సమర్థ వంతమైన స్థిరమయిన ప్రభుత్వాన్ని కాంగ్రెసు ఒక్కటే ఏర్పరచగలదని కాంగ్రెసు వారులు కృషి చేయాలి, ప్రతి కాంగ్రెసు వాది వైతిక విలువలను ఉన్నతి ప్రమాణాలను వ్యక్తిగత జీవితంలోగాని ఇతరత్రాగాని పాటించాల్సిన అవసరం వున్నది"

"వచ్చే ఎన్నికల ప్రచారంలో ప్రజలకు అన్ని విషయాలు బోధించడానికి మంచి అవకాశం కలుగుతున్నది కనుక ఉన్నత లక్ష్యదృష్టితోను, మానవులకు కలుపుకు తాలిచ్చకుండాను ప్రచారం సాగించాలి గెలుపు ముఖ్యమే, కాని కేవలం గెలుపేకాదు కావలసింది నైతిక విలువలు కూడా ముఖ్యం వీటిని కాంగ్రెసు పోగొట్టుకుంటే ఆ గెలుపు తృప్తికరం కాజాలదు కనుక క్రమశిక్షణతో దీక్షాబద్ధులై ప్రచారంలో పాల్గొనగలరని కాంగ్రెసు ఆశిస్తున్నది

మనసొకచోట వెండెమరొకచోట

కమ్యూనిస్టులపై నెహ్రూ సహితవిమర్శ

శ్రీకృష్ణపురి, జనవరి 4 భారతి ప్రధాని నెహ్రూ నేడిక్కడ కాంగ్రెస్ విషయ నిర్ణయ సంఘ సమావేశంలో ప్రసంగిస్తూ భారతి కమ్యూనిస్టు పార్టీలోని "కమ్యూనిస్టు పోదరులు" గురించి ప్రస్తావించి వారిచ్చుట వున్నవారి మనసులు మాత్రం భారత అవల లేలేయాడుతూ వుంటవన్నారు వారి ఆలోచనలు కలిగి నిర్బంధాల పరిధిలో వుంటవా వాటిని కూడ ఎడమలలో పోనివ్వ వీలు లేదని చెప్పారు చాలమంది ఉత్తములు కమ్యూనిస్టుపార్టీలో చేరి ఇగకు మనపంథాలో చిక్కుకు పోయారన్నారు వాస్తవాలతో వారికి సంబంధంలేదని, ముఖ్యమంత్రి భారద్వంటి ఒక్క దేశపు పత్రికా పత్రికల లోతులకు వారు పోరని, పైపైన అంటే అంటకుండా పరిస్థితులను ఆకళింపు చేసుకొన ప్రయత్నిస్తారని నిమర్శించారు వారిక్కంతేసగటికి ఇతర రకాల వాస్తవాలు కావాలి కాని భారత నుంచి తీలుసుకోవరన్నారు, రష్యా, చైనా, అమెరికా బ్రిటన్‌ల కేవి కళ్ళప్పజెప్పి మాస్కోవరం మంచిది కాదని సలహాయిచ్చారు ఇతర దేశాలలో మంచిని ఎంచుకోవచ్చు కాని వాటికి, మనకూ, మేం, మీం అంటూ అంకితం చెప్పడం తుటుకు తగదని హెచ్చరించారు

ప్రజలను మానసికమైన నిర్బంధాల నుంచి తప్పించి విజ్ఞానశాస్త్రం వైపు, యాంత్రిక యుగంవైపు పురోగమింపజేయాలని హితవు చెప్పారు

రైళ్లకు సాయుధ భటుల కాపలా

పాట్నా, జనవరి 8: గత శనివారం నాడు హజారిబాగ్ కొదర్మామధ్య ఒక ప్యాసింజరు రైలులో దుర్దరిని దాగుణంగా హత్య చేసినందున ఇప్పటి నుంచి రైళ్లలో సాయుధ కాపలా ఏర్పాటు చేశారు అనుమానితులను పోలీసులు ఈ రైళ్ళలో తనిఖీ చేస్తూ వుంటారు ఈ ఏర్పాటు కూడా ఇటీవల ఉత్తర్వులు ఇచ్చారు

పాట్నాలో కాంగ్రెస్ అధ్యక్షుని ఊరేగింపు

వేలాది ప్రజల ఘనస్వాగతం

పాట్నా, జనవరి 8: 67 వ కాంగ్రెస్ మహాసభకు అధ్యక్షుడివహించటానికి గాను నేడిక్కడికి వచ్చిన అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనీలం సంజీవ రెడ్డికి బీహార్ ప్రజలు పాట్నా పౌరులు ఇచ్చిన హృద్యతం అత్యంతోత్సాహభరితమనీ, ఆత్మీయమనీ ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ జగ్ జీవన్ రాం పేడ విలేఖరులతో అన్నారు

కాంగ్రెస్ అధ్యక్షుని దర్శనంకొరకు ప్రజలు తండోప తండాలుగా రైలు స్టేషను నుండి ఊరేగింపు వెళ్లి దారికిరు ప్రక్కలా, ఖాళీగా కనిపించిన ప్రతి స్థలాన్నీ ఆక్రమించారు. బస్సులూ పూలు, కిటికీలు, మిద్దెలు, ఇండ్లకప్పులు అన్నీ జన సందోహాలతో నిండిపోయాయి

పాలం కృతకళకాన్ని అధిరోహించిన శ్రీ సంజీవరెడ్డి 'సంజీవరెడ్డి జిందాబాద్' అని ఉత్సాహ ప్రకటనలతో నినాదాలు చేస్తున్న ప్రజల అదరాభిమానాలను ముకుళిత హస్తాలతో వినమ్రుడై స్వీకరిస్తూ ఊరేగింపుతో సాగిపోయారు

భేరీ వాద్య విశేషాలను మోగుపరచించిన ఒంటె ఊరేగింపు ముందు భాగాన నడిచింది అనుమతి 28 ఏనుగులు బారుతీరి సాగిపోయాయి గజదళం వెనుక బ్యాండు బృందం, దారి వెనుక కాంగ్రెస్ సేవాదళ వలంటీర్లు ఊరేగింపులో పాల్గొన్నారు ఊరేగింపు వెనుక గాయకబృందాలు కళ ఎద్దుబండ్లు వరుసగా నడిచాయి

జన సందోహాల మధ్య మందగమనంతో రైలు స్టేషను నుండి బయలుదేరిన మైలు పొడవు ఊరేగింపు హృదయోల్లాసాల స్మృతిచిహ్నం పద్దకు చేరి సమాప్తమైంది

శ్రీ సంజీవరెడ్డికి నేడు పాట్నాలో లభించిన ఘన స్వాగతంలో దాదాపు రెండు లక్షలమంది పాల్గొన్నారు

జన సమూహాల మధ్య ఊరేగింపు కారులు నడకపడించింది అధ్యక్షుడు కిటికీలకు ప్రక్కన బయలు కెరీ నూర్కూటర్లు అతి కష్టంతో అడుగు అడుగునా దారిచేసుకోవలసి వచ్చింది దగ్గరగా పేటితో చేరిన జనసందోహాన్ని సంతృప్తి పరచటానికి శ్రీ సంజీవరెడ్డి ఒక స్థితిలో కారు పైనున్న పలువురు చాందినీని తొలగించి నీటుపైకెక్కి నిలువ వలసివచ్చింది

రైల్వేలలో పసుపాదాల నివారణ మార్గాలు

న్యూఢిల్లీ, జనవరి 8 భారతి రైల్వేలలో ప్రమాదాలకు గల కారణాలు విచారించి, నివారణకు తగు సిఫారసులు చేసేనిమిత్తం శ్రీ హృదయనాథ్ కుంజ్రూ అధ్యక్షులుగా ఏడుగురు సభ్యులతో ఒక సంఘాన్ని భారతప్రభుత్వం నియమించింది మిగతా ఆరుగురు నలుగురు పార్లమెంటు సభ్యులు, ఇద్దరు సాంకేతిక నిపుణులు శ్రీ టి కె విశ్వనాథన్ కూడా ఇందులో సభ్యులు కార్యదర్శిగా శ్రీ పి కె సుకోను నియమించారు

అప్పికట్ల, జనవరి 1 భారత తంతి తపాలాశాఖ అధికారులు అప్పికట్లలో డిసెంబరు 18 వ పబ్ - పోస్టాఫీసును ప్రారంభించారు ఈ పోస్టాఫీసు క్రింద 9 గ్రామాలను చేర్చారు త్వరలో ఈ గ్రామాలకి టెలిగ్రాఫ్, టెలిఫోను సౌకర్యాలను కల్పిస్తే బాగుంటుందని గ్రామస్థుల అధికారులతో విన్నవించారు

శ్రీశైల జీర్ణోద్ధరణ నిధి

నేటి విరాళాలు

మద్రాసు, జనవరి 5 శ్రీశైల భ్రమరాంబా మల్లికార్జునస్వామి పునరుద్ధరణనిధికి నేడు ఆంధ్ర పత్రిక కార్యాలయానికి చేరిన విరాళాలు

చెక్కు బాలికా:	
పి వాగిరెడ్డి, దంచర్ల	10-00
బి యం అన్నపూర్ణమ్మ, హిందూపురం	5-00
యం తిరుపతియ్య, రంగసముద్రం	4-00
బి గోవిందరావు కొంగుమీరు	2-00
యస్ శంకరరెడ్డి, తుమ్మ	1 00
ఎ వి యల్ నరసింహారావు (రొట్టెం పనులు) ఆంధ్రపత్రిక కార్యాలయం మద్రాసు	1-00
చెక్కు ద్వారా వచ్చినవి:	
శ్రీ పి వి ఆర్ శర్మ (హైదరాబాద్) ద్వారా వసూళ్ళు:	
పి వి రాజేశ్వరరావు, (పిడిపేట)	16 83
యం రాజ్యం పిన్నా	10-00
యస్ వి గోపాలశాస్త్రి, కొట్రగడ్డ విజయభాస్కరరావు, పి. కామాక్షి, పి శేషారావు, (అలమూరుపాడు) తలా రు 5	
గుడిపూడి గోపాలరావు యం శ్యాసుందరి, చెరి రు 3	
టి డి జగదీశన్ కె అంజనేయులు చెరి ఒక రూపాయి	
మైలవరపు రామకృష్ణ మద్రాసు రు 5	
మనియార్డర్లుద్వారా	
మునిపాపగౌడ్, పెద్దాపురం	రు 10
పరంధామ అండ్ కంపెనీ, యాజమాని కె వెంకటరామన్న పుంగనూరు	11-00
కుమారి పత్యావందం తాటిపాక	10-00
ఎల్లాప్రగడ సత్యనారాయణరావు అడవులదీవి	10-00
కె బాగిరెడ్డి, కె చిదంబరం గారెడ్డి యం వెంకటరెడ్డి, యం గోపాలరెడ్డి, బి బసప్ప, పర్లకలూరు తలా రు 1-00	
బి. పాంబరిరెడ్డి చీరాల	5-00
రూపుచింతల విశ్వనాథం గుడివాడ	2-85
గ్రంథి సూర్యనారాయణ కుండపేట (వర్క షాపు)	2-25
ఆర్ వెంకటేశ్వరకర్మ అండ్ ఆర్ సీతామహాలక్ష్మి పికింద్రాబాదు	2 02
దంగాటి సూరమ్మ, డి శ్రీరామమూర్తి, డి కృష్ణమూర్తి, గొల్లప్రోలు, కలిసి	2-00
యస్ వెంకటేశ్వరకర్మ పెదపాలెం	2-00
బి యస్ పోమసుందరరావు కర్నూలు	2-00
చింతిమ నేని మధుసూధనరావు గంగన్నగూడెం	1 01
కొండముది నరసింహారావు బి డు ప్రోలు, చింతలపాటి వెంకటసుబ్బయ్య, పద్మజాబిపాలెం, పెమమత్తి సుబ్బయ్య, పాగిరాజా రమణయ్య తలా రు 1-00	
నేటి మొత్తం	151-96
పాత మొత్తం	95,196-04
వారశి	95,348-00

ప్రకటన

తూర్పుగోదావరిజిల్లా, తుని తాలూకా, కోటపందూరు గ్రామ కాపురస్థుల, తోకల శేటు సుగమూర్తిగారి కుమార్లు

1 తోకల సూర్యనారాయణ
2 తోకల వెంకటరమణ

యీ యిరువురు అన్నదమ్ములు తాలూకా యాజమాన్యులు కోటపందూరు గ్రామంలో యున్నవి సదరు 1 వ అసామీ సూర్యనారాయణ సం॥ 1960 మే నెలలో చనిపోయిరి వారి తాలూకా ఆస్తులు పంపకం జరుగలేదు జాయింటుగానే వున్నవి సదరు సూర్యనారాయణ భార్య నైన నేను ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సదరు ఆస్తులు కొనుటగాని అప్పులిచ్చుటగాని జరిగిన చిన రొడల వారికి కలిగెడి నష్టమునకు నేను భాధ్యురాలను కాను మరియు తగిన చర్యలు తీసుకొందును

తోకల సూర్యనారాయణ భార్య- మబ్బులక్ష్మి విజయనగరం

అద్భుతమైన క్రొత్త నమూనా
ఆశ్చర్యకరమైన తక్కువ ధర:

RESA



* 11 నుండి 120 మీటర్లకు వాలుగు షార్ట్ వేవ్ బ్యాండ్స్ మరియు ఒక మీడియం వేవ్ బ్యాండ్
* 10" × 6" సి ఎం అండాకారపు లౌడ్ స్పీకరు
* రెండు దఫాలు లక్కరంగు పూయబడిన ఉడన్ కాబినెట్
* ఆధునికమైన 3 సీరిస్ వావల్ వేవ్ వాల్వులు
* గొప్పగా పనిచేస్తుంది
* ఉష్ణోగ్రతల కమగుబాటైన భాగములు
* ఒక యేడాది గ్యారంటీ

ఎక్స్‌టైర్నల్ స్పీకర్ ఎన్నులు అదనం

6 వాల్వులు
5 బ్యాండ్లు ఎ-సి
బ్రాండ్ స్ప్రెడ్

మద్రాసు ధర రు 370/-

రీసా రేడియో షోరూమ్
మూసీ మ్యూజికల్
పి. బి. 3755
3/16 మౌంట్‌రోడ్, మద్రాసు-2

ఫోన్ 84380
గ్రామ్స్ ASSEMBLER

OHARI

ఆంధ్రరాష్ట్రమునకు డిస్ట్రిబ్యూటర్లు ఎన్ ఎఫ్ రేడియో & ఎలక్ట్రికల్స్, 1-8-27/11, చిక్కడపల్లి, హైదరాబాద్-20

మీ సొమ్మునకు మేలైన విలువ



మీరు కొనుటకు వచ్చించిన సొమ్ములోని ప్రతి రూపాయికి ప్రతిఫలముగా మీకు వెలకుతరబడి శ్రమనీయక, అధిక కాలం పనిచేసే బ్యాటరీయే పరమమైన గరగల బ్యాటరీ ఈ పనిచే సమ్మకంగా చేసేది సిల్వర్ ఎక్స్‌సైడ్ బ్యాటరీ తయారీలో నిశితమైనపరీక్షలకు గురిచేయబడినది గాన, ఎక్కువ శక్తి నిల్వచేసి, శక్తివంతంగా పనిచేయునట్లు నిర్మింపబడినది

* అధిక కాలం మనగల పి వి 95 ఆలాయి ప్లేట్లు
* సామాన్యంగా చెడిపోని ఫోర్డిక్ సెపరేటర్లు
* కాడికి తట్టుకొనగల గట్టి రబ్బరు కంటెయినర్లు

ఇతర బ్యాటరీలు నిల్చినా ఇదిమాత్రం ఇంకా పనిచేస్తూంది

సిల్వర్ ఎక్స్‌సైడ్

క్లోరైడ్ & ఎక్స్‌సైడ్ బ్యాటరీ (కర్నాటక) ప్రైవేటు లిమిటెడ్ ఎస్ SC 21

జనరల్ ఎలెక్ట్రిక్ కంపెనీ ఆఫ్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్, మద్రాసు-2

అమెరికా సైన్యవృద్ధి

కెనెడీ ఉత్తరువు

పామ్ బీచ్, ఫ్లారిడా, జనవరి 8 కొత్తగా రెండు వాయుదళ దళ డివిజన్‌ల నిర్మాణానికి అధ్యక్షుడు కెనెడీ ఉత్తరువు చేశారు దీనితో అమెరికా సైనిక శాఖలో దళ సంఖ్య 16 డివిజన్‌లకు పెరుగుతుంది

శ్రీ కెనెడీ, అమెరికా రక్షణకు సంబంధించి పౌర, సైనిక శాఖలకు మధ్య ముఖ్య సంప్రతింపులు జరిగిన మీదట సైన్యనిర్ణయం చేయబడింది

